తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
17 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

## డిసెంబర్ 25 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల

# సర్వే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి,డిసెంబర్ 16(జనంసాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ లలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని, రోడ్ల పై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, కంపోస్ట్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, గ్రామం నుంచి వచ్చే తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఉపయోగిస్తూ సర్వే చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన మేర లాగిన్లు సిద్ధం చేసుకోవాలని, ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ డిసెంబర్ 25 లోగా పూర్తి చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సీఈఓ నరేందర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ద్వారా సైబర్ బాధితులు పోగొట్టుకున్న నగదు తిరిగి అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 (జనంసాక్షి):** జనవరి 2024లో 1930 అనే హెల్ప్‌లైన్‌ని సైబర్ నేరాల రిపోర్టింగ్ కొరకు ప్రారంభించడం జరిగినది. ఆదేవిదముగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో సైబర్ యోధులను కూడా ఏర్పాటుచేసుకోడవడం జరిగినది. మన రాష్ట్రం యందు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదేవిదముగా జిల్లాల్లో కూడా డిస్ట్రిక్ట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలను ఏర్పాటు చేసి వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ ద్వారా గాని వెబ్సైట్ ద్వారా గాని, సైబర్ నేరాల రిపోర్టింగ్ చేయడం జరుగుతున్నది.తద్వారా బాదితులు పోగొట్టుకున్న నగదు భద్రపరిచే అవకాశం కలదు. ఈ నెల 14 న జరిగిన లోక్ అదాలత్ ద్వారా మన జిల్లాలో సైబర్ నేరస్తుల మోసలకు గురి అయిన 64 మంది బాదితుల యొక్క వెల కట్టలేని విలువైన రూ. 9,14,599 బాదితులు తిరిగి పొందే విధముగా కోర్ట్ ద్వారా వివిద బ్యాంక్ అధికారులకు ఉత్తర్వులు జారి చేయడం జరిగినది. గత లోక్ ఆధాలత్ నందు

మిగతా 2లో..

## జాకీర్ హుస్సేన్ మరణం బాధాకరం మంత్రి శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి) : అపూర్వమైన పాండిత్యం, మనోహరమైన ప్రదర్శనలు, ప్రపంచవ్యాప్తంగా హృదయాలను తాకిన పురాణ తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మరణించడం చాలా బాధాకరమని మంత్రి శ్రీధర్ బాబు ఎక్స్ వేదికగా అన్నారు. భారతీయ శాస్త్రీయ సంగీతానికి ఆయన చేసిన కృషి, రిథమ్ ద్వారా సంస్కృతులను కలపడంలో అతని సామర్థ్యం శాశ్వత వారసత్వంగా మిగిలిపోతుందన్నారు. అతని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తన సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా కోరారు.

## నకిలీ ఫారెస్ట్ అధికారులు అరెస్టు రిమాండ్ కు తరలింపు..

ముస్తాబాద్ డిసెంబర్ 16 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండలంలో ఇద్దరు వ్యక్తులు ఫారెస్ట్ అధికారులు అంటూ డబ్బులు వసూలు చేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని ఎస్ఐ గణేష్ తెలిపారు.దుబ్బాక మండలం పోతారం గ్రామానికి చెందిన గండికోట దేవరాజ్, లింగన్నపేట గ్రామానికి చెందిన గుల్లేని దేవరాజు లు ఫారెస్ట్ అధికారుల అంటూ కోట మహేష్ దానవేణి పల్లన్న అనే ఇద్దరు వ్యక్తుల వద్ద 20వేల రూపాయలు ఫోన్ పే ద్వారా వసూలు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## మంథని జెఎన్టియు లో ప్రశాంతంగా ముగిసిన గ్రూపు 2 పరీక్ష



రామగిరి, డిసెంబర్ 16(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ గత రెండు రోజులుగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన గ్రూపు 2 పరీక్ష సోమవారం ప్రశాంతంగా ముగిసింది. రెండవ రోజున ఉదయం మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 932 మంది అభ్యర్థులకు గాను 482 మంది హాజరు కాగా 450 మంది గైర్హాజరైనట్టు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అలాగే ప్రత్యేక పరిశీలకులు సురేష్ పరీక్ష నిర్వహణను తిలకించారు. మంథని సిఐ బి రాజు, రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో, రామగిరి పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. అంగవైకలురకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కళాశాల యాజమాన్యం ఏర్పాట్లు చేసింది.

## మాల సంపన్నులకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ఎంఆర్పిఎస్ కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ



నాగరెడ్డిపేట,డిసెంబర్ 16 జనంసాక్షి:
మాల సంపన్నులకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను తప్పిపుచ్చే ప్రయత్నం చేస్తూ వర్గీకరణ విషయంలో కాలయాపన చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంథని సామెల్ మాదిగ ఆరోపించారు.సోమవారం నాగిరెడ్డిపేట మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మాదిగలు ఉపకులాలు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందని గుర్తు చేశారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణ అమలు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలసంపన్నుల కొమ్ముకాస్తున్నాడని వర్గీకరణ అమలు చేసేంతవరకు మాదిగలు ఇతర ఎస్సీ కులాలు రేవంత్ రెడ్డిని నమ్మేపరిస్థితిలేదని గుర్తు చేశారు.సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై ఏళ్ల మాదిగల పోరాటం సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయం సాధిస్తే దాని అమలుకు అడ్డుపడుతూ కొంతమంది స్వార్ధ పరసంపన్న మాల వర్గాలు కుట్రలు చేస్తున్నారని,ఎంతమంది అడ్డువచ్చిన వర్గీకరణ ఆగదని అందుకు యావత్తు మాదిగ జాతిసిద్ధం కావాలనన్నారు.వేయి గొంతులు లక్ష డప్పులతో జనవరి 27న హైదరాబాద్లో మాదిగ కళాకారుల మహాప్రదర్శన ఉంటుందని దానిని విజయవంతం చేయాలనన్నారు.దేశంలో ప్రపంచం లో తమ హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు జరిగాయి,జరుగుతున్నాయి.కానీ సోదర కులాలకు హక్కులు వద్దు అనే ఉద్యమాన్ని మాల సంపన్నులు చేస్తున్నారని దీనిని యావత్తు సమాజం గమనిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తొంట సాయిలు మాదిగ,సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ,కుంటోళ్ల యాదయ్య,బట్టు వెంకట రాములు మాదిగ,జిల్లా మహిళా అధ్యక్షులు సట్టిగారి లక్ష్మి మాదిగ,బానాపురం లావణ్య మాదిగ, కుంటోళ్ళనాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,డిసెంబర్ 16(జనంసాక్షి) : ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామ నివాసి బోగ కనకమ్మ తన భర్త భూమయ్య గ్రామ రెవెన్యూ సహాయకుడిగా ఎలిగేడు మండలంలో పని చేస్తూ డిసెంబర్ 5 2023 నా మరణించాడని, అతని యొక్క గ్రాచ్యూటీ ఇన్సూరెన్స్ ఇంతవరకు రాలేదని దాన్ని త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని బాపూజీ నగర్ కు చెందిన బోయిని ఓదెమ్మ తన భర్త జూలై 19, 2023 నాడు మరణించారని,తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా సైబర్ బాధితులు పోగొట్టుకున్న నగదు తిరిగి అందజేత

కూడా 62 కేసులలో 12 లక్షలు బాదితులకు తిరిగి ఇవ్వడం జరిగినదన్నారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడిన సైబర్ కేసుల వివరాలు 25 వేల లోపు నగదు మోసపోయిన కేసులు 32, 25 వేల పై బడిన నగదు మోసపోయిన కేసులు32, మొత్తం కేసులు 64 మొత్తం నగదు-9,14,599. సైబర్ మోసాలలో ముఖ్యంగా క్రెడిట్,డెబిట్ కార్డ్ మోసాలు, ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ మోసాలు, బ్లూ డార్ట్, కంపెనీల వలె నకిలీ కస్టమర్ కేర్ సర్వీస్ మోసాలు, ఆదాయపు పన్ను మోసాలు, ఏటీఎం కార్డ్ని బ్లాక్ చేయడం,పరిమితి పెంపుదల, కేవైసీ అప్డేషన్, పాన్ కార్డ్ లింకేజీ, కార్డ్ రీప్లేస్మెంట్ మరియు రివార్డ్ పాయింట్ల పేరుతో మోసగాళ్లు అమాయక ప్రజలను మభ్యపెట్టి మోసాలకు గురిచేయుచున్నారు. ప్రజలందరూ ఎప్పటికప్పుడు సైబర్ మోసాగాళ్ల మోసాల తీరులు తెలుసుకొని వాటి బారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్తుతులలో కూడా ఏటీఎం పిన్ నంబర్ కానీ మన సెల్ ఫోన్ లకు వచ్చిన ఓటిపి లను కానీ ఎవరికి తెలియజేయరాదన్నారు.

## మల్లాపూర్ కేజీబీవీ పాఠశాలలో దుప్పట్ల పంపిణి



మల్లాపూర్, డిసెంబర్16 (జనం సాక్షి) మండల కేంద్రంలో కేజీబీవీ మల్లాపూర్ పాఠశాల లో ప్రభుత్వం నుండి మంజూరు అయిన దుప్పట్లను సోమవారం మండల విద్యా శాకాదికారి దామోద రెడ్డి విద్యార్థులకు పంపిణి చేశారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు తీసుకొని రావాలని కోరారు , కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి , స్పెషల్ ఆఫీసర్ శ్రీలత , ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## సర్పంచుల ముందస్తు అరెస్ట్

ముస్తాబాద్ డిసెంబర్ 16( జనం సాక్షి) గత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సర్పంచులుగా పనిచేసే గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన పనులను పూర్తిచేసిన బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వడ్డీలు కట్టలేక అవస్థలు అవుతున్నాయని సర్పంచులు తమ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి రోడ్లపై కి వచ్చిన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో సర్పంచులు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలని నిరసనలు నిరాహార దీక్షలు ఆందోళనలు చేపట్టిన స్పందించక పోవడంతో సర్పంచుల జేఏసీ శాసనసభకు ముట్టడించుటకు పిలుపునివ్వడంతోసోమవారం ఉదయం నుండి గ్రామాల్లోని సర్పంచ్లను స్టేషన్కు తరలించడం సరికాదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు స్టేషన్కు తరలించారు బిల్లులు చెల్లించమని కోరడం తప్ప అని ప్రభుత్వానికి చెప్పుకోవడానికి వెళ్తే అరెస్టులు చేయడం సరికాదన్నారు మండల సర్పంచులు గాండ్ల సుమతి, తాడేపల్లి ఎల్లం, దమ్మ రవీందర్ రెడ్డి, సాకలి రమేష్ ఉన్నారు.

## తైవాన్ చేతి పంపుల తయారీలో రాష్ట్ర పోటిలకు ఎంపికైన విద్యార్థులు..

### విద్యార్థులను సన్మానించిన మాజీ గ్రామ సర్పంచ్ శంకర్

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 16, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు సిహెచ్ శ్రావణి, ఎన్ శివ, జి. సంజన అనే విద్యార్థులు జిల్లా లెవెల్ కాంపిటేషన్స్ వేములవాడలో అధికారులు నిర్వహించగా రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడంతో సోమవారం మాజీ గ్రామ సర్పంచ్ ముక్క శంకర్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ పోటీలలో బ్యాటరీతో తైవాన్ చేతిపంపులను తయారుచేసి వేములవాడలో జరిగిన జిల్లా లెవల్ కాంపిటేషన్లో ప్రదర్శించారు. వీటికి ఖర్చు కేవలం 15వందల రూపాయలు మాత్రమే ఖర్చు అయినట్లు విద్యార్థినిలు తెలిపారు. వీరి ప్రతిభను అధికారులు గుర్తించి స్టేట్ లెవల్ కాంపిటేషన్కు ఎంపికచేశారు. రాజన్నపేట గ్రామం నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను పాఠశాలలో మాజీ సర్పంచ్ ముక్క శంకర్ శాలువాలు కప్పి తనవంతు సహాయంగా నగదు పారితోషకాన్ని అందించారు. అదేవిధంగా విద్యార్థినిలు రాష్ట్ర పోటీల కోసం వెళ్లినప్పుడు అయ్యే ఖర్చులు అన్ని తానే భరిస్తానని ముక్క శంకర్ విద్యార్థినిలకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపేటలో మానవ హక్కుల సహాయక కమిటీ సమావేశం




నాగిరెడ్డిపేట, డిసెంబర్ 16 జనంసాక్షి మండల కేంద్రంలో సోమవారం మానవ హక్కుల సహాయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మానవ హక్కుల సహాయ సంస్థ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మానవ హక్కుల గురించి ప్రతి పౌరునికి తెలిసి ఉండాలని వివరించారు.హక్కులు బాధ్యతలు తెలిసినప్పుడే సమాజం బాగుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సహాయ కమిటీ సభ్యులు చౌదరి శ్రీనివాస్,జగన్ రెడ్డి,గంపల వెంకన్న ,రాజు,ఆత్మకూర్బాబురావు, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకోవాలి

### - టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

సుల్తానాబాద్,డిసెంబర్ 16(జనంసాక్షి) : విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు కోడం అజయ్ అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో సోమవారం పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను ప్రారంభించారు. జిల్లా లోని వివిధ పాఠశాల నుంచి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, రాష్ట్రస్థాయిలో విజయం సాధించి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి బొల్లి సత్య నారాయణ, అసోసియేషన్ కోశాధికారి గోపికృష్ణ, సహాయ కార్యదర్శి ఇక్బాల్, తిరుపతి,పీఈటీలు ఆసియా, మధు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలలో వెంకటాపూర్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 16, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు సీఎం కప్ పోటీలలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికకాగా సోమవారం ఆ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించారు. సీఎం కప్ పోటీలు మండల లెవెల్లో జరుగగా వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కోకో లో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జల్లా స్థాయికి ఎంపికైనవారిలో దీక్షిత, మధుప్రియ, అలేఖ్య, జాస్విని, వర్షిని, నిహారిక, జ్యోతిలు ఉన్నారు. . ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరుగుల కృష్ణహరి, ఫిజికల్ డైరెక్టర్ రవి కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దంశెట్టి శ్రీనివాస్, కదిరే శ్రీనివాస్, వేణుగోపాలరావు, లక్ష్మణ్, షేక్ బాబు, ఉదయశ్రీ, శ్రీధర్, రవీందర్, ప్రేమ్ సాగర్, వెంకటరమణ పాల్గొన్నారు.

### భరత్ భూషణ్ జోషీ ప్రముఖ పురోహితుడు

## అనారోగ్యంతో మృతి



గాంధారి డిసెంబర్ 16 జనం సాక్షి గాంధారి మండల కేంద్రం చెందిన ప్రముఖ పురోహితుడు భరత్ భూషణ్ జోషి సోమవారం ఉదయం మృతి చెందాడు గాంధారి మండల కేంద్రం చెందిన భరత్ భూషణ్ జోషి గత 60 సంవత్సరాలుగా గాంధారి మండల కేంద్రంలో పురోహిత్యం నిర్వహిస్తున్నారు. గాంధారిలో ఏ శుభకార్యం జరిగిన ఆయన ముందుండి కార్యక్రమాలు నిర్వహించేవాడు. భరత్ భూషణ్ జోషికి మన రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో మంచి పేరు మహారాష్ట్రలో కొన్ని జిల్లాల్లో కూడా మంచి పేరు తెచ్చుకున్న పురోహితులని పేరుంది భరత్ భూషణ్ జోషి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనారోగ్యం తో బాధపడుతూ ఆదివారం ఉదయం సమయంలో మృతి చెందాడు. ఆయన దగ్గరికి రాలేకపోతున్న ట్విట్టర్లో, వాట్సాప్ లో, టెలిగ్రామ్ లో, ఆత్మకు శాంతి కలగాలని, ప్రాగఢ సానుభూతి మెసేజ్ ల ద్వారా తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, మాజీ సర్పంచులు, మండలా గ్రామ ప్రజలు, కుల పెద్దలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డుతో మరింత సామాజిక బాధ్యత పెరిగింది..

## - ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్..



గోదావరిఖని, జనం సాక్షి:

డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ జాతీయ అవార్డు స్వీకరించడం వల్ల చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డుతో మరింత సామాజిక బాధ్యత నాపై పెరిగిందని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. డిసెంబర్ 15 న దేశ రాజధాని డిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ ఆడిటోరియం లో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు ను నా సేవలను గుర్తించి (బిఎస్ఏ) నిర్వాహకులు నల్ల రాధ కృష్ణ అందజేశారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా విశిష్ట అతిథిగా విచ్చేసిన కాన్షిరాం సోదరి స్వర్ణకౌర్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందన్నారు. అవార్డు దేశ రాజ్యాంగ నిర్మాత అయిన మహానీయులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పేరుతో నిర్వాహకులు నాకు ఇవ్వడం వల్ల నేను ఎంతో గర్వపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన సామాజిక సేవకులను, వారు చేసిన సేవలను గుర్తించి బి.ఎస్.ఎ జాతీయ నిర్వాహకులు ఇట్టి అవార్డు ను అందజేశారని, అందులో తెలంగాణ నుంచి నేను ఈ అవార్డుకు ఎంపిక ఐనానని ఆయన అన్నారు. ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న వివిధ ప్రజల సమస్యల పై పరిష్కారం కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేయడం జరిగిందని, ఎన్నో రకాల సమస్యలను పరిష్కారం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విద్యా, వైద్యం, ఉపాధి హక్కుల కోసం వివిధ నిమ్న వర్గాలకు చెందిన సామాజిక, ఆర్థిక సమస్యలను సంభందిత అధికారులతో పాటు ప్రభుత్వ పెద్దలతో చట్ట బద్ధంగా, న్యాయంగా ముందుకు వెళుతూ మాట్లాడి పరిష్కారం చూపెట్టడం జరిగిందని వారన్నారు. అదేవిధంగా నిరుపేద కుటుంబా లకు, నిరాశ్రయులైన వృద్ధులకు, వికలాంగు లకు, అన్నార్తుల కు, సామాజిక బాధ్యత తో ప్రభుత్వ పథకాలను పొందే విధంగా సహాయం చేయడం జరిగిందని వారు పేర్కోన్నారు. అదేవిధంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా ఎంతోమంది నిరాశ్రయులైన విద్యార్థులకు వారి అభివృద్ధి కోసం, ఉన్నత విద్య కోసం ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు నిరంతరం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ఇరవై మూడు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ తో పాటు డి.హెచ్..పి.ఎస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ను ఏర్పాటు చేసి ప్రజలకు చెందిన అనేక రకాల సమస్యలపై పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. జాతీయ బి.ఎస్.ఎ సంస్థ నా సేవలను గుర్తించి మహోత్తార మేధావి అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పేరు పై జాతీయ అవార్డు స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ అవార్డుతో ప్రజలకు సామాజిక పరంగా నాకు మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. నాకు అందజేసిన బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్ల రాధ కృష్ణ, నిర్వాహకులకు బాదే వెంకటేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు.



## కృష్ణవేణిలో ఘనంగా విజయ్ దివాస్

రుద్రంగి డిసెంబర్ 16 (జనం సాక్షి)

రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సోమవారం విజయ్ దివాస్ ను పురస్కరించుకొని విద్యార్థులు పిరమిడ్ ఆకృతిలో ఉండే ఆనాటి సైనిక సామర్థ్యాలకు అవివాదాలు తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ... పాకిస్థాన్ ను భారత సైన్యం చిత్తుగా ఓడించి దాదాపు 93 వేల పాకిస్తాన్ సైనికుల లొంగుబాటు తో విజయ కేతనం చేసిన రోజు కాబట్టి ప్రతి సంవత్సరం డిసెంబర్ 16న విజయ్ దివాస్ జరుపుకుంటామని అన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి దేశం పట్ల ప్రేమ అభిమానం గౌరవం పెంపొందించుకోవాలని అన్నారు. అవకాశం వస్తే దేశ సేవలో ముందుండాలని అన్నారు. ఈరోజు ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగా నరసయ్య, పడాల సురేష్ లు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టీ యూ టీ జీ కొత్తపల్లి మండల శాఖ ఎన్నిక




కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 16 (జనంసాక్షి):ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం(పి ఆర్ టీ యూ టీ జీ) కొత్తపల్లి మండల అధ్యక్షులుగా రాచమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బూట్ల కనకయ్యను నియమిస్తూ ఆ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అయితే శ్రీనివాస్ మండలంలోని బోనాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వర్తిస్తున్నారు. బూట్ల కనకయ్య ఎలగందల్ హైస్కూల్లో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. నూతనంగా ఎన్నికైన కొత్తపల్లి మండల శాఖను పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాతూరి రాజ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరహరి రాంరెడ్డి, పబ్బ జ్యోతిలక్ష్మి, కోమటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల ఆనందం, చిందం రమేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు గుండేటి పుష్పలత, గంట సుజాత మరియు కొత్తపల్లి మండలంలోని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆత్మరక్షణకు కరాటే,కుంగ్ ఫు అవసరం

## ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్...



రాయికల్ డిసెంబర్16(జనం సాక్షి):

రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న కడకుంట్ల సాత్విక్, హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో కుంగ్ ఫు డో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఐదవ జాతీయ కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ లో పాల్గొని బ్రౌంజ్ మెడల్ సాధించగా, సోమవారం రోజు ప్రగతి పాఠశాల యాజమాన్యం విద్యార్థిని మెమొంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ...ఆత్మరక్షణ అనేది సమాజంలో ప్రతి వ్యక్తికి అవసరమని,ఈ నేపథ్యంలో కుంగ్ ఫు, కరాటే వంటి ఆత్మరక్షణ కళలు ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నాయనీ,ఈ విద్యార్థి కేవలం కుంగ్ ఫు మాత్రమే కాదు, తన వ్యక్తిత్వాన్ని కూడా మెరుగుపరచుకున్నాడని, ఇది మిగతా విద్యార్థులకు ఒక ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఇతని విజయంతో ప్రేరణ పొందిన పాఠశాల మిగతా విద్యార్థులు కూడా ఆత్మరక్షణ కళలు నేర్చుకునే దిశగా ఆసక్తి చూపాలని,కుంగ్ ఫు వంటి కళలు కేవలం శారీరక శక్తిని పెంచడమే కాకుండా,మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందిస్తాయని, విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత మేలుచేసే అవకాశముందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ని కరాటే మాస్టర్లు ప్రభాకర్,ప్రవీణ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యవసర సరుకులు పంపిణీ

చొప్పదండి ,డిసెంబర్ 16 (జనం సాక్షి):

గ్రామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చారిటబుల్ ట్రస్ట్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసాలో భాగంగా నిత్యవసర వస్తువులను ,జీవన భృతిలో భాగంగా వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ జోగు పౌలు, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈవో దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు గామ ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు చొప్పదండిలో 30 కుటుంబాలకు ఆహార భద్రత కింద నిత్యవసరకుల పంపిణీ ,జీవన భృతి కింద 20 కుటుంబాలకు వెయ్యి రూపాయల చొప్పున అందజేశామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎం సి ఓ అను మల్ల రాజు, ఎం సి ఓ దూస కైలాసపతి, ఎం సి వల్లాల మహేష్, ఎంసీఏ వల్లాల తార, ఎంసీఏ సిరిపురం ఆంజనేయులు, కళ్యాణ శ్రీనివాస్, దుస అనసూయ, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# యు.రాములు స్థూపాన్ని కూల్చివేయడం దుర్మార్గపు చర్య..

## - మున్సిపల్ అధికారుల చర్యలను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్ టీయూ జిల్లా కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి..




గోదావరిఖని, జనంసాక్షి:

సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు పెద్దపల్లి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రాములు స్థూపాన్ని కూల్చి వేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా లిసిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న, ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ మాట్లాడుతూ.. గత 2004 సంవత్సరంలో రాములు హత్యకు గురయ్యాడని రాములు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, హక్కులకు సాధన కోసం, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక విధానాల వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు నిర్వహించాడని అన్నారు. అలాంటి పోరాట యోధుడి స్తూపాన్ని అభివృద్ధికి అడ్డుగా ఉందనే పేరుతో మున్సిపల్ అధికారులు కామ్రేడ్. యు రాములు స్థూపాన్ని తొలగించాలని నిర్ణయించుకున్నారని. ఇదే సందర్భంలో ఐ ఎఫ్ టీ యు, సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ప్రతినిధులు అధికారులను కలిసి ఇక్కడి నుండి స్థూపాన్ని తొలగించవద్దని విన్నవించిన కనీసం అధికారులు మా విన్నపాన్ని కూడా పరిగణం లోకి తీసుకోకుండా మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా కార్మికులు, ప్రజలు అభిమానంతో నిర్మించుకున్న అమరుడు యు రాములు స్థూపాన్ని నిన్న అర్ధరాత్రి కూల్చివేయడం దుర్మార్గమని మున్సిపల్ అధికారుల చర్యలను సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు పెద్దపల్లి జిల్లా కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని. ఈ విషయంపై ఇక్కడ స్థూపాన్ని తొలగిస్తే మరోచోట ఇవ్వాలని కలెక్టర్ గారికి మున్సిపల్ అధికారులకు ఐ ఎఫ్ టీ యు తరపున లెటర్లు పెట్టామని వాటికి ఎలాంటి సమాధానం ఇవ్వకుండానే అకస్మాత్తుగా కూల్చివేయడం కార్మికుల, ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అధికారులు గుర్తించాలని ఇప్పటికైనా మరోచోట స్తూపం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని అధికారు లను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్, ఎం దుర్గయ్య, బి బుచ్చయ్య, సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ.నాయకులు కొల్లూరి మల్లేశం,పీ వై ఎల్ నాయకులు సమ్మెట తిరుపతి, ఐ సాంబయ్య,ఆర్ రాయమల్లు, గుండు రాజయ్య, నర్సయ్య, ప్రవీణ్, శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి పథకము అమలుకై పోరాటాలకు సిద్ధంకండి

## -సీఐటీయు ఆర్జీ-2 బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 16 (జనంసాక్షి) : సింగరేణి కార్మికుల సొంతింటి పథకము అమలుకై పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయు ఆర్జీ-2 బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ఆర్జీ-2 ఏరియాలోని ఓసిపి-2 కృషి భవన్ నందు గోడపత్రుకలు విడుదల చేసి మాట్లాడారు. సంవత్సరాల కాలంగా ఎదురుచూస్తున్నటువంటి ప్రధాన సమస్యలు సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకము అమలు చేయాలని తద్వారా పెరాక్స్ మీద ఇన్కమ్ టాక్స్ మాఫీ కూడా జరుగుతుందని, ఇట్టి సొంత ఇంటి పథకం ద్వారా సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆదాయ భారం లేకుండా చేయవచ్చునన్నారు. సింగరేణి సంస్థలో 35 సంవత్సరాలకు పైగా పనిచేసే కార్మికులు రిటైర్మెంట్ అయిన తర్వాత వచ్చిన డబ్బులలో ఇంటి నిర్మాణం కోసమే డబ్బులు పూర్తిగా ఖర్చు చేసుకోవాల్సి వస్తుందని, వృద్ధాప్యంలో కూడా ఆర్థిక పరిస్థితులతో ప్రశాంతతలేని జీవితాన్ని అనుభవించాల్సి వస్తుందన్నారు. సొంత ఇంటి అమలు ద్వారా మాత్రమే ఈ సమస్య పరిష్కారం అవుతుందని, అలాగే మారుపేర్లతో సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, వాల్ పోస్టర్లు విడుదల చేసి కరపత్రాలు పంచుతూ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు చేసినటువంటి వాగ్దానాలు గుర్తు చేస్తూ, సొంతింటి కల, ఇన్కమ్ టాక్స్ మాఫీ వంటి హామీల వల్ల కోల్‌బెల్ట్ ప్రాంతాలలో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టారని, సింగరేణి ఎన్నికల ముందు కార్మిక సంఘాలకు ప్రధాన ఎజెండాగా ఉన్న సొంత ఇంటి పథకము ఇప్పుడు గెలిచిన గుర్తింపు సంఘం ఇచ్చిన హామీలు మరిచి స్ట్రక్చర్ సమావేశాలలో ఈ అంశాలు పెట్టి చర్చించకపోవడం కార్మికులను మోసం చేసినట్లేనన్నారు. అట్టి హామీలను నెరవేర్చుకునే విధంగా కార్మిక లోకం ఉద్యమంలో కలిసి రావాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సోమారపు వెంకన్న, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వినేష్, భూమయ్య, సంతోష్, కిషోర్, సంపత్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## జూల పోచం కుటుంబ సభ్యులకు పరామర్శ..

రామగుండం, జనం సాక్షి: అంతర్గాం మండలం మురుమూరు గ్రామం ఎస్సీ కాలనీలో కీర్తిశేషులు జూల పోచం గత పది రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయినందున నిన్న సాయంత్రం వారి యొక్క నివాసానికి వెళ్లి పోచం చిత్రపటానికి పువ్వులతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి.ఆర్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్.

## కడుపునొప్పి బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య..



గాంధారి డిసెంబర్ 16 (జనం సాక్షి) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గాంధారి మండలం రాంపూర్ గడ్డ గ్రామానికి చెందిన సంపంగి పోచయ్య (58) గత కొన్ని నెలల నుంచి కడుపునొప్పి బాధతో చెట్ల మందులు తాగుతూ చికిత్స పొందుతున్నాడు. అయితే ఆదివారం రోజున కడుపునొప్పి తో బాధపడుతూ సాయంత్రం గ్రామ శివారులోకి వెళ్లి, గుర్తుతెలియని పురుగుల మందు తాగి పడిపోయి ఉన్న స్థితిలో గ్రామస్తులు గుర్తించి వెంటనే బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగ మరణించినట్లు గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు. అయితే శవాన్ని పంచనామా నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో ఏఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించినట్లు అతని భార్య సంపంగి సాయవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ఐ తెలిపారు.



## కన్నుల పండువగా మహాపడి పూజ

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 15 (జనంసాక్షి) : పట్టణములోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప భక్తుడు కృష్ణస్వామి దంపతులు మండల దీక్షలో భాగంగా ఆదివారం రాత్రి కన్నుల పండువగా మహాపడి పూజలో పాల్గొన్నారు. ఈ మేరకు గురుస్వామి అద్దంకి సారంగాచారీ, ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్ పాండేలు పుణ్యాహవాచనం, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహా, గౌరీ, అయ్యప్ప స్వామి పూజ, 18మెట్ల పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గురుస్వామి నాగరాజు భక్త బృందంచే భజన సంకీర్తనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే వాలా శరత్ చంద్ర అయ్యప్ప ఆలయానికి నూతన సౌండ్ బాక్స్లు, రెండు బుంగలు, మౌత్‌లను అందజేశారని ఆలయ నిర్వాహకులు తెలిపారున ఆనంతరం వాటికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆనంతరం భక్తులు, స్వాములు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి కందెం సురేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న రాజలింగం..



రామగుండం, జనం సాక్షి: అంతర్గాం మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన కత్తెరమల్ల రాజలింగం ఆదివారం ఢిల్లీలో జాతీయ సేవారత్న అవార్డు అందుకున్నారు. ఆయన సతీమణి కత్తెరమల్ల రాజేశ్వరి గత కొన్నేళ్ల క్రితం అకాల మరణం చెందిన నేపథ్యంలో. ఆమె జ్ఞాపకార్థం కత్తెరమల్ల రాజేశ్వరి సేవా ట్రస్ట్ ఏర్పాటుచేసి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ట్రస్ట్ సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ సంస్థ న్యూ ఢిల్లీలో. బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాదాకృష్ణ చేతులమీదుగా అవార్డును ప్రధానం చేసారు. ఈ సందర్భంగా తనను ఎంపిక చేసిన రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బాదే వెంకటేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వరి పంటలో కాలిబాటపై ప్రాముఖ్యత వివరించిన వ్యవసాయ అధికారులు

నాగిరెడ్డి పేట,డిసెంబర్ 16 జనం సాక్షి మండలంలోని రాఘవ పల్లి గ్రామంలో రైతు వెంకట్రామరెడ్డి పొలంలో వరినాట్లు వేసే సమయంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ కుమార్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులకు యాసంగిలో వరి పంటలో కాలిబాటలో యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.ప్రస్తుతం యాసంగి వరినాట్లు వేయడం జరుగుతుంది.కావున ప్రతి రైతు యాసంగి నాటు వేసే సమయంలో కాలిబాటలు ఉత్తర దక్షిణం వైపు అంటే గంగకు వేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ విధంగా యాసంగిలో వేయడం వలన ఈశాన్య ఋతుపవనాల వల్ల వీచే గాలులు,వానల నుండి పంటకు కలిగే నష్టాన్ని నివారించవచ్చు.అదేవిధంగా హైబ్రిడ్ వరి వంగడాలలో కాలి బాటల వలన సుడిదోమ ఉధృతిని కూడా నివారించవచ్చునని తెలిపారు. అదేవిధంగా రైతులకు వరినాటు వేసే సమయంలో ముఖ్యం గా ఒక చదరపు మీటర్లులో 44 మొక్కలు ఉండే విధంగా నాటు వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది.ఈ విధంగా చేయడం వలన వరిలో దిగుబడులు పెంచుకోవచ్చునని రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు వెంకటరామ్ రెడ్డి, మహేష్, సత్యం,అంజమ్మ,కవిత, సాయవ్వ,పోచమ్మ తదితరులు ఉన్నారు.




## కాంతి హై స్కూల్ లో షి టీం అవగాహన సదస్సు.



ఆర్మూర్, డిసెంబర్ 16 ( జనం సాక్షి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కాంతి హై స్కూల్ కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి, డైరెక్టర్ శశాంక్ ఆధ్వర్యంలో ఆర్మూర్ సబ్ డివిజన్ షీ టీం బృందం వారిచే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం పోలీసులు విగ్నేష్, సుమతీలు మాట్లాడుతూ విద్యార్థులతో మహిళలతో ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన లేదా టీచింగ్ చేసిన వెంటనే షీ టీంకు సమాచారం అందించాలని సూచించారు.ఆదవారు అప్రమత్తంగా ఉండాలని సమస్య వచ్చినప్పుడు భయపడకుండా ఏ విధంగా షీ టీం ను ఆశ్రయించాలని సంబంధిత అధికారులకు సమాచారం అందించడానికి ఫోన్ నెంబర్ 8712659795 లేదా 100 కి డయల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. విద్యార్థులకు కొన్ని యదార్ధ సంఘటనలు వివరించి పిల్లలకు అవగాహన కల్పించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప అన్నదానంలో మున్సిపల్ వైస్ చెర్మెన్..


**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 (జనంసాక్షి).** హరిహర పుత్రుడైన మణికంఠుడి మండల కాల దీక్షాకాలంలో వేములవాడ అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 16 నుండి జనవరి 6 వరకు అయ్యప్ప స్వాములకు అన్నదానం (భిక్ష) నిర్వహిస్తున్నారు.సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ అన్నదాత కాగా అతడిని ట్రస్టు నిర్వాహకులు స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కాలం దీక్ష తీసుకున్న అయ్యప్ప దీక్షాపరులకు అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదానం ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు రాచర్ల శ్రీనివాస్, నూగురి మహేష్ పిల్లి శ్రీనివాస్ ట్రస్టు సభ్యులు కూరగాయల శ్రీశైలం,పాత గిరిధర్,సత్యం రెడ్డి, ఆకుల మిథున్, కూరగాయల మధు తో పాటు పలువురు అయ్యప్పలు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ శృంగేరి జగద్గురువుల పేరుతో లింగన్నపేటలో ఏం జరుగుతోంది ?

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం పంతులు..

గంభీరావుపేట డిసెంబర్ 16 (జనం సాక్షి) : శ్రీ శ్రీ శ్రీ శృంగేరి జగద్గురువుల పేరుతో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటలో ఏం జరుగుతోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులుకటకం మృత్యుంజయం పంతులు ప్రశ్నించారు. అనంత శ్రీ గ్రూప్స్ ఎవరివి వీటి అధినేతలు ఎవరు అని ఆయన అడిగారు. ఈ గ్రూపుల ప్రమోషన్ కొరకే పవిత్రమైన శృంగేరి పీఠాన్ని దుర్వినియోగం చేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు . లింగన్నపేటలో గ్రూపుల నిర్మాణానికి పూజ్యశ్రీ శృంగేరి జగద్గురువుల పవిత్రమైన పేరు వాడుకుంటున్నారా అని ఆయన అడిగారు . పైన తెలిపిన గ్రూపులన్నీ చట్టబద్ధమైన సంస్థ లేనా అని ఆయన ప్రశ్నించారు. మొన్న మొన్నటి వరకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్, మాజీ మంత్రివర్యులు హరీష్ రావు,కేటీఆర్ ల పేర్లు ఉపయోగించిన, ఈ అనంత శ్రీ సంస్థలు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మా మిత్రుల పేరుతో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసల పేర్లను ఫ్లెక్సీ లలో పేర్లను వాడుకోవడం ప్రభుత్వ అధికారులను భయ పెట్టడానికేనా అని ఆయన ప్రశ్నించారు. ఈ రాజకీయ నాయకులు కూడా అనంత శ్రీ సంస్థల ప్రమోషన్ కొరకే ఉపయోగించుకోబడుతున్నారా అని ఆయన అడిగారు. మేము పార్టీలు మార్చినట్టు ఈ అనంత శ్రీ వ్యాపార సంస్థల యజమానులు -నాయకులను మార్చడం, అందులో శృంగేరి పీఠం పేరును వాడుకోవడం ధర్మ బద్ధమా రాజకీయ బద్ధమా లేక వ్యాపార బద్ధమా అనీ ఆయన ప్రశ్నించారు. మునుముందు ఏం జరుగుతుందో తెలుసుకోవాలని మృత్యుంజయం పిలుపునిచ్చారు.





### మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెజస రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షులు

ఇబ్రహీంపట్నం , డిసెంబర్ 16,( జనం సాక్షి) రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన పెద్దపూర్ మల్లన్న ఆలయంలో పూజా కార్యక్రమంలో జనసమితి పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించగా ఆలయ నిర్వాహకులు కంతి మోహన్ రెడ్డి ని శాలువతో సన్మానించారు. ఆయన వెంట జిల్లా పార్టీ కార్యదర్శి చింతకుంట శంకర్,కళాల ప్రవీణ్,చిన్న రాజన్న, వేణు గోపాల్ యాదవ్,భీమయ్య,రమేష్,దినేష్,మల్లయ్య,మహేందర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ ద్వారానికి భూమి పూజ..

ఇబ్రహీంపట్నం , డిసెంబర్ 16 ,(జనం సాక్షి) మండలం లోని ఎర్దండి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ ముఖద్వారానికి భూమిపూజ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో గ్రామానికి స్వాగత తోరణం తెలిపే విధంగా నిర్మిస్తామని , ఈ నిర్మాణాన్ని వచ్చేశివరాత్రి వరకు ప్రారంభోత్సవం చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హరిజన సంఘ అధ్యక్షులు నీరటిరత్నం, బట్టు జకరయ్య , బట్టు రాజశేఖర్ , బట్టురవి,భీమరవి తదితర సభ్యులు పాల్గొన్నారు.





## స్మశాన వాటికను వినియోగంలోకి తీసుకురావాలి

### ఎంపీఓ కు బీఆర్ఎస్ నాయకుల వినతి

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లి పల్లెకు వెళ్లేదారిలో నూతలగుంట వద్ద గతంలో నిర్మించిన స్మశాన వాటిక నిరుపయోగంగా మారిందని దీనిని వినియోగంలోకి తీసుక వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ.. సోమవారం ఎంపిఓ భాస్కర్ కు మండల బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అక్కడ పందుల నివాస కేంద్రంగా తయారై తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతుందని పేర్కొన్నారు. ఆ స్మశాన వాటిక అసంపూర్తితో ఉన్న కారణం చేత ప్రజలకు ఉపయోగంలోకి రాకపోవడం వలన అది చెత్తాచెదారంతో మారిందని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో జంతు కళాభారాలను వేయడం వలన ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వెంటనే తగు చర్యలను చేపట్టి అక్కడ చెత్తను తొలిగించి పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ధోబిఘాట్ నిర్మాణం జరిగిన ఉపయోగంలోకి లేకపోవడం వలన నిరుపయోగంగా తయారైందని దానిని కూడా ఉపయోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. నూతలకుంట మంచినీటి సరస్సుగా నైనా కావాల్సిన ఏర్పాట్లను దాని నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ చొరవ చూపెట్టాల్సిందిగా, వైకుంఠధామం పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల రూపకల్పన వెంటనే చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ నాయకులు తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## యేసుక్రీస్తు ప్రేమ, త్యాగం గొప్పది..!

### ఐఎంఐ సెక్రటరీ అంకరి కుమార్

మంథని, (జనంసాక్షి) : యేసుక్రీస్తు మానవులపైన చూపించిన ప్రేమ, త్యాగం వెలకట్టలేనిదని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. సోమవారం మంథని మండలం లోని ఎక్లాస్ పూర్, నెల్లిపల్లి, సూరయ్యపల్లి గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దాగినవన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్ధన మందిరం పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయరాజు, కలువల శామ్యూల్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అండె రమేష్, ఈర్ల సదానందం, అడిచర్ల కరుణాకర్, నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భార్య మృతికి కారణమైన భర్తకి 10 సంవత్సరాల జైలు శిక్ష..



గంభీరావుపేట డిసెంబర్ 16 (జనం సాక్షి): జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు, శిక్షలతోనే సమాజంలో మార్పు రావాలనిజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కోరారు.భార్య మృతికి కారణమైన భర్తకి 10 సంవత్సరాల జైలు, శిక్ష, 10,000/- రూపాయల, జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి శిక్ష విధించారు. ప్రేమలత సోమవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,?గంబిరావు పేట గ్రామానికి చెందిన కదరి రాజశేఖర్ %/ా/*% విజయ రావ్ వయస్సు, 35 అనే వ్యక్తి అతని భార్య అయిన కదరి భాగ్య అను ఆమెను అనుమానంతో ఈనెల రెండు తారీకు రోజున బాగా కొట్టగా అట్టి దెబ్బల వలన భాగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల గురువారం రోజున ఆసుపత్రిలో మరణించినది.ఈ సంఘటనపై అప్పటి ఎల్లారెడ్డిపేట సిఐ భాస్కర్ లాల్, కేసు నమోదు చేసి రాజశేఖర్ ను రిమాండ్ కు తరలించి,కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టు మానిటరింగ్ ఎస్ ఐ రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 16 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనివాస్, వాదించారు కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో ,నింధితుడైన కదరి రాజశేఖర్ కి 10 సంవత్సరాల జైలు శిక్షతో 10,000/- రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుం దని, పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహాంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పీ పి.శ్రీనివాస్, సి ఎం ఎస్.ఐ రవీంద్ర నాయుడు,కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

## జూలపల్లి లో ఉచిత వైద్య శిబిరం

మంథని, (జనంసాక్షి) : కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ యాదవ సంఘం కమ్యూనిటీ భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని శిబిరాన్ని యాదవసంఘం నాయకులు ప్రారంభించారు. ఈ శిబిరంలో 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... యాదవ సంఘం సభ్యులకు, స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా నిరంతర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బోసు తిరుపతి, జై కొమురయ్య,



మాదాసి శివ, బి సాయి శంకర్, ఎం రవీందర్, జి జగన్, కే తిరుపతి, మాదాసి రాజకుమార్, కటికి రెడ్డి హరీష్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వేములకుర్తి లో అయ్యప్ప స్వామి పడిపూజ

### స్వామివారికి పంచామృత అభిషేకాలు
### భజన సంకీర్తనలు,వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16,( జనం సాక్షి)
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో సోమవారం ఉదయం అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఆడంబరంగా జరిగింది. గ్రామనికీ చెందిన ద్యావరశేట్టి శివనంధం - భవనీ,ద్యావరశేట్టి మణిదిఫ్ - అఖిల ఇంట్లో అయ్యప్ప స్వామి అలయ అర్చకులు నిటురి అశోక్ శర్మ ల కరకమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.పూజా కార్యక్రమం అనంతరం గురు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ కున గోవర్ధన్, గురుస్వాములు మంత్రి అంజయ్య, దోమ్మటీ ప్రవిణ్,ఏలిగేటి రమేష్, బండారి మారుతి, అంకతి భరత్ కుమార్,బసెట్టీ హరిష్,చింత లవకుమార్,కట్కం శ్రీనివాస్, కోత్త శ్రీకాంత్, చకినం ప్రశాంత్,ధ్యావరశేట్టి విశ్వనాథం,కట్కం మణి చరణ్,బసెట్టీ నరేష్, బసెట్టి హన్మల్లు,బుసం సుధకర్,ధ్యవరశేట్టి అరుణ్ కుమార్,సౌడల సంజివ్,నాంపల్లి వెంకటాద్రి, ఎడిపెళ్ళి మురళి, దేశేట్టి రాజరెడ్డి,గుమ్మల నరేష్, పెంట లింబద్రి తదితరులు పాల్గొన్నారు.

## బీడీల పెన్షన్ విషయంలో అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడాలి

తాడ్వాయి వార్త డిసెంబర్ 16 (జనం సాక్షి)
బీడీ పింఛన్ల గురించి అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెలే గారికి ఎంద్రీయాల్ గ్రామస్థులు సోమవారం విజ్ఞప్తి చేశారు.తాడ్వాయి మండలంలోని ఎంద్రీయాల్ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే మదన్మోహన్ అసెంబ్లీలో పింఛన్లపై మాట్లాడాలని గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. బీడీ కార్మికులు ఎమ్మెలే కు పింఛన్ల కోసం బహిరంగ విజ్ఞప్తి చేయటం జరిగింది. గ్రామంలో సుమారు 70 మంది మహిళలు బీడీలు చేస్తూ నిబంధనల ప్రకారం పిఎఫ్ ఉన్న పింఛన్లు సుమారు 7 సంవత్సరాల నుండి రావటం లేదు. వీటిలో సుమారు 40మంది కి పింఛన్లు మధ్యలో నే నిలిపివేశారని, కనీసం మధ్యలో నిలిపి వేసిన పింఛన్లు మళ్లీ తిరిగి ఇవ్వాలని ఎన్ని సార్లు మండలం,జిల్లా కార్యాలయాలకి వెళ్లిన ఎవరు సరైన సమాధానం చెప్పటం లేదని. గత ఎమ్మెలే కి స్వయంగా కలిసిన, అలాగే పాత ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డ్ ల ద్వారా తమ సమస్యలను చెప్పిన పరిష్కారం కాలేదు. ఎలకషన్ల్ ల సమయం స్థానిక నాయకులు మదన్ మోహన్ ను గెలిపిస్తే 3 నెలల్లోనే ఇప్పిస్తాం అని చెప్పి ఇప్పటి వరకు ఇయ్యలేదని ఆరోపించారు. ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, కాబట్టి బీడీ కార్మిక పింఛన్లు గురించి ఎమ్మెలే అసెంబ్లీలో మాట్లాడి ఇప్పించాలి అని గ్రామ బీడీ కార్మికులు తెలియజేశారు.లేకుంటే రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మరు అని తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ యువకుడు రెడ్డిగారి తిరుపతి రెడ్డి అలాగే మహిళా బీడీ కార్మికులు పాల్గొన్నారు..





## గంగానగర్ 8వ డివిజన్ లో పర్యటించిన మనాలిఠాగూర్..

గోదావరిఖని, జనం సాక్షి:
స్థానిక 8వ డివిజన్ లో గత పాలకుల నిర్లక్ష్యం వలన అభివృద్ధి జరగలేదనీ,ఇక్కడ ఎవరు కూడా అధైర్య పడవద్దు పూర్తిస్థాయిలో ఎనిమిదో డివిజన్ లో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం చేస్తామని మక్కన్ సతీమణి మనాలి ఠాకూర్ అన్నారు.ప్రజాపాలనలో భాగంగా డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని స్థానిక 8వ డివిజన్ ప్రజలకు కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్ 8వ డివిజన్ సోమవారం గంగానగర్ లో మనాలి రాజ్ ఠాకూర్ ప్రజలతో మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా స్థానిక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సహకరించాలని స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఏలాంటి సమస్య ఉన్న స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ దృష్టికి స్థానిక నాయకుల దృష్టికి తీసుకురావాలని ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరుతున్న అనే విషయం తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా గత ప్రభుత్వం రామగుండం నియోజకవర్గం బందలగడ్డ మార్చడం జరిగింది కానీ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఇలాంటి సమస్య ఉన్న స్థానిక నాయకులకు స్థానిక శాసనసభ్యులు తీసుకురావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఢిల్లీలో ధర్మపురి అరవింద్ ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 16 ,(జనం సాక్షి)
నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.జగిత్యాలకు నవోదయ కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కలిశారు
జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం నుండి నేషనల్ హైవే విస్తరణలో భాగంగా అంతర్గాం వద్ద హై లెవెల్ బ్రిడ్జి మరియు అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.రాయికల్ మండలం బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామాల మధ్యల బ్రిడ్జి ఏర్పాటు చేయాలని జగిత్యాల నుండి చలిగల్ సింగరావుపేట్ ఇటిక్యాల వెళ్ళే జాతీయ రహదారి లో లో లెవెల్ వంతెనలు ఉండడం వల్ల వర్షాలు కురిసిన సందర్భంలో ప్రజల రాకపోకలకు,రవాణా కు ఇబ్బందిగా మారిందని, నిజామాబాద్ జగదల్పూర్ జాతీయ రహదారి నేషనల్ హైవే అనంతారం గ్రామం వద్ద నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, జగిత్యాల నుండి పోలాస రహదారిలో తిప్పన్నపేట పోలాస గ్రామాల మధ్యలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దానిని బ్లాక్ స్పాట్ రోడ్డుగా గుర్తించి నిధులు మంజూరు చేసి డివైడర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారుజగిత్యాల నియోజకవర్గ బీర్పూర్ మండలంలో గిరిజన ఆదివాసి బంజారాలు చాలా మంది ఉన్నారు కోమన్ పల్లి గ్రామంలో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని వినతి పత్రాన్ని ఇచ్చి కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎంపీ నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెలిపారు.





## ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ తో జీవితాల్లో కొత్త వెలుగులు..

జమ్మికుంట, డిసెంబర్ 16 (జనం సాక్షి):
ఎస్బిఐ లైఫ్ లో పాలసీలు చేస్తున్న వారికి సేవలు అందించడంలో మిగతా కంపెనీల కన్నా ఎస్బిఐ లైఫ్ ముందుందని తెలంగాణ రాష్ట్రంలోనే హుజురాబాద్ ఎస్బిఐ లైఫ్ బ్రాంచ్ సుమారు నాలుగు కోట్ల వ్యాపారం చేసి ముందుందని తెలంగాణ రీజినల్ మేనేజర్ పి వంశీధర్ రెడ్డి అన్నారు, సోమవారం హుజరాబాద్ పట్టణంలోని ఎస్బిఐ లైఫ్ కార్యాలయంలో డివిజన్ టాప్ లైఫ్ మిత్ర వియత్నం ఫారిన్ ట్రిప్ అర్హత సాధించిన కొత్తగట్టు శ్రీనివాస్ కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని మాచినపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు శ్రీనివాస్ సుమారు 100 పాలసీలతో 50 లక్షల రూపాయల ప్రీమియం చేయడం రికార్డు అని అన్నారు, ఎస్బిఐ లైఫ్ పాలసీదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాలసీలు రూపొందిస్తుందని అందువల్ల ప్రజల్లో ఎస్బిఐ లైఫ్ పై నమ్మకం పెరిగిందని అన్నారు. పాలసీదారులకు సేవలు అందించడంలో హుజురాబాద్ బ్రాంచ్ ముందంజలో ఉందని అన్నారు ప్రజలు భీమా కోసం, ఇన్కమ్ టాక్స్ కోసం, భవిష్యత్తు అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం,ఎస్బిఐ లైఫ్ లో పాలసీలు చేయాలని ఆయన కోరారు. అత్యధిక పాలసీలు చేసిన కొత్తగట్టు శ్రీనివాసు వారి ఇంటికి విచ్చేసి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే హుజురాబాద్ బ్రాంచ్ పురోగతి సాధిస్తున్నందుకు బ్యాంకు అధికారులను సిబ్బందిని ఆయన అభినందించారు.కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఈ రవీందర్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ జి సుధాకర్, టెరిటరీ మేనేజర్ శ్రీరామోజు నాగేశ్వర్, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు స్థానిక సంస్థలో 42 శాతం వాటా కల్పించాలని దీక్ష

**- బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్**



హుజురాబాద్ డిసెంబర్ 16 (జనం సాక్షి) :
బీసీలకు స్థానిక సంస్థలో 42 శాతం వాటా కల్పించాలని బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద దీక్ష చేపట్టారు. ఈ దీక్ష కార్యక్రమంలో బీసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షత చేపట్టగా బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు జీవీ కృష్ణారావు, కరీంనగర్ మాజీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, హుజూరాబాద్ మునిసిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయకుమార్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సొల్లు బాబు, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కొలిపాక శ్రీనివాసు, జెడిఎస్ నాయకులు వడ్లూరి వాసు, ఆలేటి రవీందర్, కట్కూరి రాజేందర్, న్యాయవాది ముక్కెర రాజు, కొత్తూరి రమేష్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, ఇంద్ర,ఇమ్రాన్,ఇమ్రాన్ కుమార్, యాదవ్ కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్ నిరోషా కిరణ్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ... కామారెడ్డిలో డిక్లరేషన్ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వము రానున్న స్థానిక సంస్థలలో బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ లు ప్రకటించి తమ మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ అన్ని రంగాలలో న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ%శీ% చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దీక్ష భూమి నాయకులు వి మధుసూదన్ రాజ్ స్టేట్ ప్రధాన కార్యదర్శి, జింఖాల లక్ష్మణరావు, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్,చింత శ్రీనివాస్,బీసీ నాయకులు సబ్బని రాజేందర్, ఉప్పు శ్రీనివాస్,ఆలేటి రవీందర్,వెన్నం రాజేందర్, సాగర్,కూరపాటి రామచందర్, సదానందం,కళాకారులు రామ్, రాజేశ్వర్,నవీన్,పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి ఎపిఎ జి.యం..



రామగిరి, డిసెంబర్ 16(జనంసాక్షి) :
పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్టెంటల్ సమావేశాలలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు సోమవారం నిర్వహించిన అవగాహణ కార్యక్రమాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, ఇంచార్జ్ మేనేజర్ యం.రమేష్, సీనియర్ పి.ఓ మతీన్ హుస్సేన్, అధికారులు ఎల్.రవిచంద్ర, విక్రమ్, పిట్ సెక్రెటరిలు గంగాధర్, కొమురయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్ ఫైరర్ పదవీ కోసం అంతర్గత అభ్యర్థులకు కౌన్సిలింగ్..

గోదావరిఖని, జనం సాక్షి:
స్థానిక టిటిసి (టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్)లో "షాట్ ఫైరర్ పదవి కొరకు అంతర్గత అభ్యర్థులకు కౌన్సిలింగ్" సింగరేణి వ్యాప్తంగా ఉన్న 79 షాట్ ఫైరర్ ఖాళీలను పూరించుటకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఆర్ జి రీజియన్ కు సంబందించిన రామగుండం ఏరియా, 1,2,3, భూపాలపల్లి ఏరియాల నుండి 28 మంది ఉద్యోగులు. ఇట్టి కౌన్సిలింగ్ కు హాజరయినారు. కౌన్సిలింగ్ కమిటి అధికారులైన ఇంచార్జ యస్.ఒ.టు జియం అంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డి.వై.ఎస్.సి రాజన్న, యస్.ఇ రామయ్య గార్ల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది.ఈ కౌన్సిలింగ్ కు సంబందించిన 28 మంది ఉద్యోగులకు సీనియారిటీ ఆధారంగా వారికి వివిధ ఏరియాలో పోస్టింగ్ ఇచ్చుటకు పూర్తి పరదర్శకంగా అధికారుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. కౌన్సిలింగ్ లో జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఇతర అధికారులు సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## చేయి ఎత్తినజాగల బస్సు ఆపాలి భాను కుమార్

ముస్తాబాద్ డిసెంబర్ 16 (జనం సాక్షి)
సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ కలిసి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి నాయకులుసిద్దిపేట కామారెడ్డి రూట్ లో వెళ్లే బస్సులను ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ మోడల్ స్కూల్ వద్ద రిక్వెస్ట్ స్టాప్ పెట్టి బస్సు ఆపుట గురించి.పై విషయం ను గురించి మనవి చేయునది ఏమనగా మేము ముస్తాబద్ వాసులం మాకు మరియు మా పరిసర గ్రామాల ప్రజలు చాలా మంది ముస్తాబద్ మెడల్ స్కూల్ లో చదువుతున్నారు వారికి బస్ సౌకర్యం ఇబ్బంది గా ఉన్నది కావున మెడల్ స్కూల్ వద్ద స్టాప్ ఏర్పాటు చేసి బస్ లు నిలిపితే మండలంలోని విద్యార్థులందరూ ఆ యొక్క బస్సులో ఎక్కితమ గమ్యాన్ని చేరుకుంటారు కావున ఇట్టి విషయం గురించి తగు ఆదేశాలు జారీ చేయగలరని వివరించడం జరిగింది దానికి డిపో మేనేజర్ గా స్థానికులంగా స్పందించి త్వరలో మీకు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భాను కుమార్, టీం కె. కె పోతారం నవీన్ గౌడ్, పోతారం వంశీ గౌడ్, కొట్టురి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సెస్ కార్యాలయంలో విద్యుత్ ప్రజావాణి

ముస్తాబాద్ డిసెంబర్ 16
( జనం సాక్షి)



ముస్తాబాద్ మండల కేంద్రం లోని మండల సెస్ కార్యాలయంలో డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రజావాణి కేంద్రాన్ని ప్రారంభించారు. విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ప్రతి సోమవారము ఈ కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు విద్యుత్ సమస్యల దరఖాస్తులను అందజేయాలని, వాటి పరిష్కారం కోసం తగిన కృషి చేస్తామని అన్నారు. వినియోదారులు విద్యుత్ బకాయిలను చెల్లించి సహకరించాలని కోరారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. లైన్ మేలు శ్రీనివాస్, జగదీష్ సిబ్బంది రైతులు. సెస్ వినియోగదారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 24 గంటల్లో దొంగలను పట్టుకున్న పోలీసులు..

**బంగారి చెవి పోగులు 20 తులాల వెండి ఉంగరాలు రికవరీ..**




గంభీరావుపేట డిసెంబర్ 16 (జనం సాక్షి): గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం, బీబీపేట మండలం, కోనాపూర్ గ్రామానికి చెందిన చిందం బీరయ్య, ఈనెల ఆదివారం కోనాపూర్ తన ఇంటికి వెళ్లడానికి, మాచారెడ్డి ఎక్స్ రోడ్ వద్ద బస్ కోసం వేచి ఉండగా, గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన, దుండగుల సాయిలు, అతడు బీరయ్య దగ్గరికి వెళ్లి తన భార్య, ఆరోగ్యం బాగోలేదని, అడివిలో పెరిగే మోతుకు ఉడుగు, దంతే, చెట్ల వేర్లు కావాలని, మాయ మాటలు చెప్పి, ఒక ఆటో మాట్లాడుకొని, పెద్దమ్మ జంగల్ వద్ద, అటవీ ప్రాంతంలో తీసుకొని పోయి, మాయమాటలు చెబుతూ ఒంటిమీద ఉన్న బంగారం వెండి వస్తువులు ఉండవద్దని బలవంతంగా, చెవి పోగులు బంగారవి, రెండు వెండి కడియాలు, తీసి అడవిలోకి వెళ్లగానే సాయిలు ఎత్తుకొని పారిపోయాడు అని ఫిర్యాదు, ఇవ్వగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ నేరస్తుని గురించి గాలింపు చర్యలు చేపట్టి చాకచక్యంగా, 24 గంటల్లో నేరస్థుని పట్టుకొని బంగారం వెండి వద్ద నుంచి రికవరీ చేశారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## గంభీరావుపేట లోని లింగన్నపేట వైన్స్ లో దొంగతనం పాల్పడిన వ్యక్తులు అరెస్టు..

గంభీరావుపేట డిసెంబర్ 16 (జనం సాక్షి):
గంభీరావుపేట మండలంలో గత రెండు నెలల కిందట గ్రామ శివారులోని లింగన్నపేట రేణుక వైన్స్లో, షట్టర్ పగలగొట్టి దొంగతనం కేసులో, దొంగలించిన వ్యక్తుల, ఏ వన్ చెప్పాలా నరసింహులు, ను అక్టోబరు 24 రోజున అరెస్టు చేయగా, అదే కేసులో ఏ 3 గా ఉన్న బీరప్ప గారి హరీష్ అంతరాష్ట్ర, దొంగను ఈనెల 15వ తారీకు రోజున రాత్రి 10 గంటలకు గంభీరావుపేట బస్టాండ్ ప్రాంతంలో, పట్టుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## సింగరేణిలో ఉన్న పెండింగ్ ఉద్యోగాలను పరిష్కరించాలి



రామగిరి, డిసెంబర్ 16(జనంసాక్షి) :
సింగరేణి కంపెనీలో పెండింగ్లో ఉన్న విజిలెన్స్ డిపెండెంట్ ఉద్యోగాలు పరిష్కరించాలి. లేనిపక్షంలో కేంద్రమంత్రి బొగ్గు గని శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోతాం అనిరామగిరి మండలం సెంటనరి కాలనీ బిజెపి అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణిలో పెండింగ్లో ఉన్న విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని లేనిపక్షంలో వీరందరిని తీసుకుని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా కార్మిక కుటుంబాలు రోడ్డు మీద పడుతున్న కూడా సింగరేణి కంపెనీ వీరిని పట్టించుకోకపోవడం బాధాకరం అని, గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక కుటుంబాలు రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితికి వచ్చాయన్నారు. అయినా కూడా సింగరేణి అధికారులు కార్మికుల గోడు వినడం లేదని, కుమారుని కి లేక అల్లుడికో కూతురుకు ఉద్యోగమిద్దామనుకొని మెడికల్ అన్ ఫిట్ అయిన తర్వాత కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇవ్వమంటే సింగరేణి కంపెనీ మీ పేర్లు తప్పు ఉన్నాయని, మీ కులాలు వేరు ఉన్నాయని వారిని ఇబ్బంది చేస్తూ ఉద్యోగం ఇవ్వకుండా మరియు లేనిపక్షంలో 25 లక్షల రూపాయలు కూడా ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తు జాప్యం చేస్తున్నారు అన్నారు. సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అధికారుల తీరు మారడం లేదని గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని చెప్పినా కూడా వాళ్లు మాట వినలేదు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐ ఎన్ టి సి నాయకులు కూడా ఈ యొక్క సమస్యను పరిష్కరించడం లేదు. వీరి సమస్యను పరిష్కరించకపోతే విజిలెన్స్ కేసులో ఉన్న కార్మిక కుటుంబ సభ్యులందరిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దగ్గరకు తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలాగా చూస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, కందుల రమేష్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు



పెద్దపల్లి,డిసెంబర్ 16(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామంలో పూదరి ఐలయ్య 58 వృత్తి రిత్య తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు కాగా బాధితుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు చికిత్స అందిస్తున్న గ్రామస్తులు, ఐలయ్యకు చెట్టు పై నుండి పడడంతో కాలు, చెయ్యి విరిగి గాయాలు కావడంతో నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రావు గ్రామస్తులు కోరారు.



## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిక్షయ్ శిబిరం

పెద్దపల్లి,డిసెంబర్ 16(జనంసాక్షి) :

పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని వడ్డెర కాలనీలో నిర్వహించుచున్న నిక్షయ్ శిబిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా. అన్నా ప్రసన్న కుమారి ఆకస్మికంగా సందర్శించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా నిర్వహించు చున్న ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి గ్రస్తుల ను గుర్తించుటకు తెమడ పరీక్షలను సేకరించుట, ఎక్స్ రే పరీక్షలు అవసరమైన వారిని పరీక్షకు తరలించుట పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలి అని అన్నారు.వడ్డెర కాలనీ, బసంత నగర్ లో నిర్వహించిన శిబిరం నందు (37) తెమడ పరీక్షలు,అప్పన్నపేట యందు (19) తెమడ పరీక్షలు సేకరించారు. వీటిని క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు టి- హబ్ డయాగ్నోసిస్ కేంద్రము కు పంపించారు.అప్పన్నపేట యందు జరిగిన నిక్షయ్ శిబిరమును టి. బి (పో (గ్రాం అధికారి డాక్టర్ కే. వి . సుధాకర్ రెడ్డి పర్యవేక్షించారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీలు నియామకం



సుల్తానాబాద్,డిసెంబర్ 16(జనంసాక్షి) :

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మంతిని చందు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ఐ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ నూతన మండల కమిటీలను నియమించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రుద్రారపు శ్రవణ్, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఏదుళ్ళ ప్రవీణ్,ఎంఎస్పి మండల అధ్యక్షులు కనకం శంకర్ ,ఎంఎస్పి ఉపాధ్యక్షులు అట్లూరి గంగారం ఉపాధ్యక్షులు ఎనుగందుల నాంపల్లి ఎంఎస్పి ప్రధాన కార్యదర్శి మారుపాక కిష్టయ్య ,ఎంఎస్పి ప్రచార కార్యదర్శి కాల్వాలా రాజు ,ప్రచార కార్యదర్శి కొవ్వంపల్లి శంకర్ ,ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు ఇంజపురి వివేక్ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు క్యా దాసి చంద్రమౌళి ,సలహాదారుడు కొమ్ము ఓదెలను నియమించారు.ఈ సందర్భంగా థామస్ చందు మాట్లాడుతూ ఎస్సీ షెడ్యూల్ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని చెప్పినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతానని మాట ఇచ్చి మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంకెనపల్లి లచ్చయ్య, చంద్రన్న ,గట్టయ్య ,రాజయ్య ,సంపత్,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక

**- పోటీ ఏదైనా ఆల్ఫోర్స్ విద్యార్థులే ముందంజ**

**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

సుల్తానాబాద్,డిసెంబర్ 16(జనంసాక్షి) :

పోటీ ఏదైనా ఆల్ఫోర్స్ విద్యార్థులే ముందు వరుసలో ఉంటున్నారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో సుల్తానాబాద్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వై యోగేష్, గోపతి త్రిలోచన్ వర్మలను సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యార్థులకు అన్ని రంగాల్లో తర్ఫీద్ ఇవ్వడంతో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమంగా ఎదుగుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం కార్పొరేట్ స్థాయికి తగ్గకుండా అద్వితీయమైన ప్రతిభతో అద్భుతాలు సృష్టిస్తున్నారని అన్నారు. గణితశాస్త్రం సీనియర్ విభాగంలో తొమ్మిదో తరగతికి చెందిన వై. యోగేష్ ప్రథమ స్థానంలో నిలువగా సైన్స్ విభాగంలో గోపతి త్రిలోచన్ వర్మ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపీ కావడం అభినందనీయమన్నారు. అలాగే గతేడాది ఇదే పాఠశాలకు చెందిన ఎం. పూజా శ్రీ అనే విద్యార్థిని సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకొని జపాన్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకు బృందం తదితరులు ఉన్నారు.

నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు రావాలి

## మొదలైన లబ్దదారుల ఇందిరమ్మ ఇండ్ల సర్వే

గాంధారి డిసెంబర్ 16 జనం సాక్షి

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కల్పించాలని,ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు గాంధారి మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ సర్వేలో ప్రతి నిరుపేదకి ఇండ్లు లేని వారికి తప్పనిసరి ఇల్లు ఉండాలి, అని ముందు ఉండి అధికారులను, సర్వే చేయిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సర్వేలో పాల్గొని, నిరుపేదలకు తప్పనిసరి ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్ పాలనే ప్రజల పాలన అంటూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లైన్ రమేష్, సయ్యద్ అహ్మద్, సాకలి సాయిరాం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎన్సీఓఏ క్లబ్ నందు లేడీస్ క్లబ్ మహిళలకు ఆటల పోటీలు

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 16 (జనంసాక్షి) : సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎన్సిఓఏ క్లబ్ నందు లేడీస్ క్లబ్ సభ్యులకు సోమవారం ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటిలలో బాల్‌త్రో, బాంబ్ ఇన్ సిటి, బాల్ క్యాచింగ్, క్రాస్ ద లైన్ తదితర ఆటలను ఆడించారు. ఈ పోటిలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటిలలో గెలుపొందిన వారికి 23న సింగరేణి దినోత్సవం రోజున డా॥ ఎపిజే అబ్దుల్ కలాం స్టేడియం నందు జరిగే ప్రధాన వేడుకలలో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమములో క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, ఎన్సిఓఏ క్లబ్ లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

పెద్దపల్లి,డిసెంబర్ 16(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం పెద్దపెల్లి జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల్లో జరిగిన గ్రూప్ 2 పరీక్షలో 9018 మంది అభ్యర్థులకు గాను ఉదయం సెషన్ కి 4349 మంది హాజరు కాగా, 4669 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం పరీక్షకు 4346 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4672 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



సుల్తానాబాద్,డిసెంబర్ 16(జనంసాక్షి) :

పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కాసర్ల అనంత రెడ్డి మృతి పట్ల సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మౌనం పాటించారు.అనంతరం న్యాయవాదులు సంతాపం సూచకంగా విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు , ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, కార్యదర్శి రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు, పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి, ఆవుల లక్ష్మి రాజం, మాదూరి ఆంజనేయులు, మేకల తిరుపతి రెడ్డి తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## 176 వ్యవసాయ మోటార్ బిల్లులు వసూలు

నాగిరెడ్డిపేట,డిసెంబర్ 16 జనం సాక్షి

మండలంలోని వెంకంపల్లి గ్రామంలో రైతులు సోమవారం ఒకే రోజు 776 వ్యవసాయ విద్యుత్ మోటార్ బిల్లులు చెల్లించినట్లు లైన్మెన్ మన్సూర్ తెలిపారు.176 బోరు మోటార్లకు సంబంధించి అమౌంటు 64,220 వసులైనట్లు మరియు 1800 ఆన్లైన్ పేమెంట్ ద్వారా చెల్లించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, ఈశ్వర్,లైన్మెన్లు మన్సూర్, నర్సింలు,అశోక్,రైతులు పాల్గొన్నారు.

